న్యాయవాదికి మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి పరామర్శ

వరలక్ష్మి భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న జగదీశ్‌రెడ్డి

సూర్యాపేట టౌన్, నవంబర్ 16: జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ న్యాయవాది, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు గొండ్రాల అశోక్ తల్లి వరలక్ష్మి అనారోగ్యంతో శనివారం మృతిచెందింది. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి.. అశోక్ నివాసానికి వెళ్లి వరలక్ష్మి భౌతికకాయంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అశోక్‌తో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు మొరిశెట్టి శ్రీనివాస్, మారిపెద్ది శ్రీనివాస్, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు తలమల్ల హసేన్, జటంగి వెంకటేశ్వర్లు, న్యాయవాదులు ఉన్నారు.

కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు తలెత్తొద్దు

బాలాజీనగర్‌లోని కొనుగోలు కేంద్రంలో పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ రాంబాబు

కోదాడ రూరల్, నవంబర్ 16: పట్టణ పరిధి తమ్మరబండపాలెం, బాలాజీ నగర్‌లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను రెవెన్యూ అదనపు కలెక్టర్ రాంబాబు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం సేకరించాలని తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీవో సూర్యనారాయణ, తహసీల్దార్ వాజిద్‌అలీ పాల్గొన్నారు.

ప్రజా విజయోత్సవాలకు ఏర్పాట్లు చేయాలి

సూర్యాపేట: ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు-2024కు ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు అన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రజాపాలన ఏడాది పూర్తి చేసుకుంటున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు తెలిపారు. సమావేశంలో డీఆర్‌డీవో వి.అప్పారావు, డీఈవో అశోక్, సీపీవో ఎల్.కిషన్, డీటీడీవో శంకర్, ఎస్సీ అభివృద్ధి అధికారి శ్రీనివాస్‌నాయక్, డీపీవో నారాయణరెడ్డి, డీడబ్ల్యూవో నరసింహరావు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

నడిగూడెం, నవంబరు 16: కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ రాంబాబు అన్నారు. నడిగూడెంలో నిర్వహిస్తున్న సర్వేను శనివారం ఆయన పరిశీలించి మాట్లాడారు. సర్వే విషయంలో ఇళ్ల యజమానులకు ఏమైనా అపోహలు ఉంటే తక్షణమే నివృత్తి చేయాలని సర్వే సిబ్బందికి సూచించారు. అన్ని వివరాలు పక్కాగా నమోదు చేయాలని తెలిపారు. అనంతరం కోడిపుంజులగూడెంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఆయన వెంట డిప్యూటీ తహసీల్దార్ హేమలత, ఆర్ఐ గోపాలకృష్ణ, ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

గరిడేపల్లి, నవంబర్ 16: విద్యుత్ తీగలకు ఆనుకొని ఉన్న చెట్ల కొమ్మల తొలగింపులో భాగంగా గరిడేపల్లి సబ్‌స్టేషన్ పరిధిలో ఆదివారం ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏడీఈ సకృనాయక్, ఇన్‌చార్జ్ ఏఈ భూక్య వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం గరిడేపల్లిలో వారు విలేకరులతో మాటాడుతూ.. వినియోగదారులు సహకరించాలని కోరారు.

పాలకవీడు, నవంబర్ 16: మండలంలోని రావిపహాడ్, ఎల్లాపురం, రాఘవాపురం గ్రామాల్లోని 11 కేవీ లైన్ కింద ఉన్న చెట్లను తొలగిస్తున్నందున ఆదివారం ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు జాన్‌పహాడ్, పాలకవీడు, అలింగాపురం సబ్‌స్టేషన్ల పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఏఈ పందిరి శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

హుజూర్‌నగర్: హుజూర్‌నగర్ టౌన్ ఫీడర్ పరిధిలో ఆదివారం చెట్ల కొమ్మలు తొలగించనున్నందున దద్దనాల చెరువు, మల్లన్ననగర్, టీచర్స్ కాలనీ, ఎన్జీవోస్ కాలనీ, కొత్త బస్టాండ్ ఏరియా, సాయిబాబా థియేటర్ రోడ్డు, సుందర్ నగర్ కాలనీలో ఉదయం 8 గంటల నుంచి 11 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ రాంప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

బైకును ఢీకొట్టిన కారు.. ఒకరికి తీవ్రగాయాలు

కోదాడ రూరల్, నవంబర్ 16: బైకును కారు ఢీకొని ఒకరికి తీవ్రగాయాలైన ఘటన శనివారం పట్టణ పరిధి కోమరబండ వై జంక్షన్ వద్ద చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. బరాఖత్‌గూడెం గ్రామానికి చెందిన శీలం వీరబాబు గ్రామానికి చెందిన మరో వ్యక్తితో కలిసి బైకుపై హుజూర్‌నగర్ వెళ్తుండగా వై జంక్షన్ వద్ద హైదరాబాద్ నుంచి కోదాడ వైపు వెళ్తున్న కారు వెనుక నుంచి ఢీకొట్టింది. వీరబాబుకు తీవ్రగాయాలు కావడంతో 108 అంబులెన్స్‌లో కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

వర్గీకరణ కోసం మాదిగలు ఏకం కావాలి

సమావేశంలో మాట్లాడుతున్న మేడి పాపయ్య

హుజూర్‌నగర్, నవంబర్ 16: ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగలు అంతా ఏకం కావాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్య అన్నారు. శనివారం హుజూర్‌నగర్‌లోని టౌన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సంఘం సమావేశంలో ఆయన మాటాడుతూ.. వర్గీకరణ డిమాండ్‌తో ఈ నెల 20న నిర్వహించే బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు రవి, నాయకులు రావూరి విజయ్ భాస్కర్ మాదిగ, జానయ్య, నారాయణ, ముక్కంటి, కాటమయ్య, సైదులు, రవీందర్, గురుస్వామి, శ్రీకాంత్, బాబు తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లో రైతులకు సౌకర్యాలు కల్పించాలి

గాంధీనగర్‌లోని ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రైతులతో మాట్లాడుతున్న ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్

● ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్

సూర్యాపేట రూరల్, నవంబర్ 16: ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ సంబంధిత అధికారులకు సూచించారు. శనివారం పట్టణ పరిధిలోని గాంధీనగర్ వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎస్పీ సందర్శించారు. ధాన్యం తేమను కొలిచే పరికరాలను పరిశీలించారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు కల్పించాలని, ప్రభుత్వ మద్దతు ధర లభించేలా అధికారులు రైతులకు సహకరించాలని అన్నారు. ప్రతి రైతుకు ప్రభుత్వం భరోసా కల్పిస్తుందని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో ఇతరుల మాటలు నమ్మి రైతులు ఆందోళనకు గురికావద్దని, కొనుగోలు విషయంలో సమస్యలు ఉంటే సంబంధిత అధికారులకు తెలిపి పరిష్కరించుకోవాలని సూచించారు. రైతులను ఎవరైనా మోసం చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు ధాన్యాన్ని రోడ్లపై ఆరబోయడం వల్ల రాత్రిళ్లు రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని, కాబట్టి రోడ్లపై ధాన్యం పోయొద్దని కోరారు. అనంతరం రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచి ఇన్‌స్పెక్టర్ వీర రాఘవులు, సీఐ సురేందర్‌రెడ్డి, ఎస్సై బాలునాయక్, సీఈవో శ్యామ్‌సుందర్‌రెడ్డి, ఏవో కృష్ణసందీప్ తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన సీఐ

నాగారం: మండలంలోని వర్ధమానుకోట, ఫణిగిరి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను నాగారం సీఐ రఘువీర్‌రెడ్డి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు నిర్వాహకులకు సహకరించి మద్దతు ధర పొందాలన్నారు. ఆయన వెంట ఎస్సై ఐలయ్య ఉన్నారు.

రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి

నడిగూడెం: పంటల కోత సమయంలో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని మునగాల సర్కిల్ సీఐ రామకృష్ణారెడ్డి సూచించారు. శనివారం నడిగూడెంలో రైతులతో మాట్లాడిన ఆయన.. వరి ధాన్యాన్ని తరలించేటప్పుడు ఎక్కువ ఎత్తులో లోడ్ చేయవద్దని, విద్యుత్ ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని తెలిపారు. సన్న రకం ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అమ్మితే మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్ కూడా వస్తుందని తెలిపారు. ఆయన వెంట ఎస్సై అజయ్‌కుమార్, సిబ్బంది ఉన్నారు.

రైతులను ఇబ్బంది పెట్టొద్దు

తిరుమలగిరి: మున్సిపాలిటీ పరిధిలోని అనంతారం గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎస్సై సురేష్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోళ్లు చేపట్టాలని నిర్వాహకులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకున్నా పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

విద్యార్థినికి ఆర్థిక సాయం

రూ.లక్ష సాయం అందజేస్తున్న కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవర్

సూర్యాపేట, నవంబర్ 16: తుంగతుర్తి మండలం వెంపటి గ్రామానికి చెందిన శిగ గౌతమి నీట్ పరీక్ష రాయగా ఎంబీబీఎస్‌లో సీటు వచ్చింది. తల్లిదండ్రులు లేకపోయినా తాత, నాయనమ్మ సహకారంతో కష్టపడి చదివి మెడిసిన్ సీటు సాధించిన గౌతమిని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవర్ శనివారం తన ఛాంబర్‌లో అభినందించారు. వారిది నిరుపేద కుటుంబం కావడంతో ప్రభుత్వం తరపున రూ.లక్ష ఆర్థిక సాయం అందజేశారు.

ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌పై కేసు

తుంగతుర్తి, నవంబర్ 16: మండల కేంద్రంలోని బాలుర గురుకుల పాఠశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సతీశ్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కాంత్రికుమార్ శనివారం తెలిపారు. పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న గుగులోతు యువరాజును కొట్టాడని అతని తండ్రి భాస్కర్ ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

నిజాయితీ చాటిన వ్యక్తి

● దొరికిన పర్సు పోలీసులకు అందజేత

చిలుకూరు, నవంబర్ 16: తనకు దొరికిన పర్సును పోలీసులకు అప్పగించి నిజాయితీ చాటుకున్నాడు ఓ వ్యక్తి. వివరాలిలా ఉన్నాయి.. చిలుకూరు గ్రామానికి చెందిన పేపర్ ఏజెంట్ కందుకూరి శ్రీను మండల పరిధిలోని సీతారాంపురం గ్రామంలో శనివారం ఉదయం పేపర్ వేస్తున్న క్రమంలో సీతరాంపురం స్టేజీ వద్ద పర్సు దొరికింది. దీంతో దానిని తీసుకెళ్లి చిలుకూరు పోలీస్ స్టేషన్‌లో అప్పగించాడు. పర్సులో లభ్యమైన వివరాల ఆధారంగా అది బానోత్ రవి అనే వరికోత యంత్రం డ్రైవర్‌దిగా గుర్తించారు. అనంతరం పర్సులో ఉన్న రూ. 6 వేల నగదు, ఏటీఎం, ఆధార్‌కార్డు, పాన్‌కార్డును ఏఎస్సై వెంకటేశ్వర్లు సమక్షంలో అందజేశారు.

లక్ష్య సాధనకు పట్టుదలతో కృషి చేయాలి

● సివిల్స్ ర్యాంకర్ ధీరజ్ రెడ్డి

సెమినార్‌లో మాట్లాడుతున్న ధీరజ్ రెడ్డి

నేరేడుచర్ల, నవంబర్ 16: విద్యార్థులు చిన్నతనం నుంచే నిర్దిష్టమైన లక్ష్యాన్ని ఎంచుకోవాలని సివిల్ సర్వీసెస్ ర్యాంకర్ పి.ధీరజ్ రెడ్డి సూచించారు. శనివారం నేరేడుచర్ల ప్రగతి విద్యాలయంలో ఏకాగ్రత పెంచుకోవడం, భవిష్యత్తులో అభ్యసించాల్సిన కోర్సులు తదితర అంశాలపై నిర్వహించిన సెమినార్‌లో విద్యార్థులకు పలు సూచనలు చేశారు. లక్ష్యాన్ని సాధించడానికి పట్టుదలతో కృషి చేసినప్పుడే ఉన్నత శిఖరాలను చేరుకుంటామని అన్నారు. ఈ సెమినార్‌లో ప్రగతి విద్యాలయం డైరెక్టర్ కొప్పుల రంగారెడ్డి, హెచ్ఎం కొప్పుల భాస్కర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నాణ్యమైన ధాన్యం తీసుకురావాలి

● జిల్లా వ్యవసాయాధికారి శ్రీధర్ రెడ్డి

కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి, ఆర్డీవో

నేరేడుచర్ల, నవంబర్ 16: కొనుగోలు కేంద్రాలకు రైతులు నాణ్యమైన ధాన్యం తీసుకొచ్చి మద్దతు ధరతో పాటు బోనస్ పొందాలని జిల్లా వ్యవసాయాధికారి శ్రీధర్ రెడ్డి, ఆర్డీవో శ్రీనివాసులు అన్నారు. శనివారం నేరేడుచర్ల వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన సందర్భంగా వారు మాట్లాడారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యంను తూకం వేసి వెంటనే కేటాయించిన రైస్ మిల్లుకు పంపించాలని నిర్వాహకులకు సూచించారు. అనంతరం చిల్లేపల్లి వద్ద కొనసాగుతున్న ధాన్యం ట్రాక్టర్లకు టోకెన్ల పంపిణీ ప్రక్రియను పరిశీలించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ సురగి సైదులు, ఏవో జావిద్, జిల్లా సహకార సంఘం ఆడిటర్ నారాయణ శర్మ, డీటీ మౌనిక, మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, కమిషనర్ అశోక్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ల సురేశ్ రెడ్డి, కౌన్సిలర్ రణపంగ నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల అభివృద్ధికి సహకరించాలి

చిలుకూరు, నవంబర్ 16: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎంఈవో గురవయ్య అన్నారు. శనివారం మండలంలోని బేతవోలు జిల్లా పరిషత్ పాఠశాలకు గ్రామానికి చెందిన కంచర్ల రాములు జ్ఞాపకార్థం ఆయన కుమారుడు సత్తిబాబు రూ.15 వేల విలువైన మైక్, రెండు సౌండ్‌బాక్స్‌లు, పోడియం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ హెచ్ఎం కవిత, ఉపాధ్యాయులు చందా శ్రీనివాసరావు, కోటేశ్వరరావు, నరసింహారావు, వీరబాబు, వెంకన్న, ఉపేందర్, శ్రీరామ్, కృష్ణ, ప్రకాశ్, లాలు తదితరులు పాల్గొన్నారు.

రెండు బైకులు ఢీ.. హెడ్ కానిస్టేబుల్‌కు గాయాలు

కోదాడ రూరల్, నవంబర్ 16: రెండు బైకులు ఢీకొని హెడ్ కానిస్టేబుల్‌కు గాయాలైన ఘటన శనివారం పట్టణ పరిధిలోని అనంతగిరి రోడ్డులో చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం అనంతగిరి పోలీసు స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న కందికొండ శ్రీనివాస్.. కోదాడ నుంచి డ్యూటీకి వెళ్తుండగా అనంతగిరి రోడ్డులోని షణ్ముఖ ఐటీఐ సమీపంలో ఓ ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థులు బైక్‌పై వస్తూ ఢీకొట్టారు.

ప్రమాదంలో శ్రీనివాస్ కాలు విరగడంతో కోదాడలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. కాగా, ఈ విషయమై తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని పట్టణ పోలీసులు తెలిపారు.

సింహగర్జన సభతో మాలల సత్తా చాటుతాం

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు

● ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర కో చైర్మన్ మేక వెంకన్న

సూర్యాపేట టౌన్, నవంబర్ 16: హైదరాబాద్‌లోని జింఖానా గ్రౌండ్స్‌లో డిసెంబర్ 1వ తేదీన 20 లక్షల మంది మాలలతో సింహగర్జన సభ నిర్వహించనున్నామని, ఈ సభతో మాలల సత్తా చాటుతామని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర కో చైర్మన్, సూర్యాపేట జిల్లా ఇన్‌చార్జ్ మేక వెంకన్న అన్నారు. శనివారం స్థానిక రైతుబజార్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద సింహగర్జన సభ ప్రచార కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి చైర్మన్ చెన్నయ్య ఆధ్వర్యంలో నిర్వహించే ఈ సభకు మాల ఎమ్మెల్యేలు గడ్డం వివేక్ వెంకటస్వామి, నాగరాజు, మేడి సత్యంతో పాటు ఇతర ప్రజాప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. కార్యక్రమంలో సమితి రాష్ట్ర కో చైర్మన్ తాళ్లపల్లి రవి, నాగటి జోసఫ్, చందాదాస్, మద్దూరి కుమార్, గాజుల రాంబాయమ్మ, వలమల్ల ప్రకాష్, అనుములపురి రామకృష్ణ, బొల్లెద్దు మహేందర్, అనుములపురి బోస్, కూరపాటి విజయ్, చింతమల్ల జ్యోతి, చెవుల రమణ, గండమల్ల విజయ్‌కుమార్, కట్ల విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రేపు ఉచిత కంటి వైద్య శిబిరం

సూర్యాపేట టౌన్, నవంబర్ 16: జిల్లా కేంద్రం సూర్యాపేటలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కార్యాలయంలో ఈ నెల 18న వరంగల్‌కు చెందిన మాక్సీ శరత్ లేజర్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 వరకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు దండ శ్యాంసుందర్‌రెడ్డి, సుదగాని నాగేశ్వర్‌రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రిటైర్డ్ ఉద్యోగులు, జర్నలిస్టులు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని, వచ్చేటప్పుడు హెల్త్‌కార్డులు తీసుకురావాలని కోరారు.

సహకార బ్యాంక్ సేవలను వినియోగించుకోవాలి

తుంగతుర్తి, నవంబర్ 16: నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ సభ్యుడు చెవిటి వెంకన్న యాదవ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో బ్యాంక్ ఆధ్వర్యంలో ఖాతాదారులకు, రైతులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వ్యవసాయ భూమి ఉన్న రైతులకు మార్టిగేజ్ చేసి నూతన గృహ నిర్మాణాలకు రూ.5 లక్షల రుణాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. డీజీఎం కుర్వా నాయక్, డీసీసీబీ డైరెక్టర్ సైదులు, బ్యాంక్ మేనేజర్ శ్రవణ్, అసిస్టెంట్ మేనేజర్ షరీఫ్ పాల్గొన్నారు.

మాజీ మంత్రి జగదీశ్వర్‌రెడ్డిని కలిసిన బీఆర్ఎస్ నాయకులు

మాజీ మంత్రిని సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నాంపల్లి, నవంబర్ 16 : మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్‌రెడ్డిని మండల బీఆర్ఎస్ నాయకులు శనివారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. శాలువాతో సత్కరించారు. మాజీ మంత్రిని కలిసిన వారిలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గుమ్మడపు నర్సింహారావు, మండల అధికార ప్రతినిధి పొగుల వెంకట్‌రెడ్డి, మాల్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కడారి శ్రీశైలం యాదవ్, సుంకిశాల మాజీ సర్పంచ్ రాములు ఉన్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం స్ఫూర్తిదాయకం

● ఎమ్మెల్యే బాలూనాయక్

విగ్రహాన్ని ఆవిష్కరించి నమస్కరిస్తున్న ఎమ్మెల్యే

చందంపేట(దేవరకొండ), నవంబర్ 16 : తెలంగాణ పోరాట యోధుడు, మాజీ మంత్రి కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం స్ఫూర్తిదాయకమని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ అన్నారు. శనివారం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో దేవరకొండ బస్టాండు వద్ద ఏర్పాటు చేసిన లక్ష్మణ్ బాపూజీ కాంస్య విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, సంఘం నాయకులు స్వామి, యాదగిరి, శిరందాసు కృష్ణయ్య, పగిడిమర్రి రఘురాములు, పులిజాల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ పున్న వెంకటేశ్వర్లు, వెంకటయ్యగౌడ్ పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ

పూజలో పాల్గొన్న ఎమ్మెల్యేలు జయవీర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి

పెద్దవూర, నవంబర్ 16: మండలంలోని బట్టుగూడెం గ్రామంలో శుక్రవారం రాత్రి అయ్యప్ప మహా పడిపూజ నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కుందూరు జయవీర్‌రెడ్డి, బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండురంగారెడ్డి మాలధారులకు అల్పాహారాన్ని అందించారు. కార్యక్రమంలో నిర్వాహకులు కూన్‌రెడ్డి గోవింద్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, ముత్యాల్‌రెడ్డి, గురుస్వాములు గాలి లింగారెడ్డి, సైదిరెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, శ్రీరాములు, రాహుల్‌రెడ్డి, సతీశ్‌రెడ్డి పాల్గొన్నారు.

చెరువుగట్టుకు శివమాలధారుల పాదయాత్ర

పాదయాత్ర చేపట్టిన శివమాల ధారులు

నకిరేకల్, నవంబర్ 16 : రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ సుఖ శాంతులతో విలసిల్లాలని ఆకాంక్షిస్తూ నకిరేకల్ శివభక్త మండలి ఆధ్వర్యంలో శనివారం నకిరేకల్‌లోని రామలింగేశ్వర ఆలయం నుంచి చెరువుగట్టుకు శివ మాలధారులు పాదయాత్ర చేపట్టారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వుప్పల రమేశ్, ధర్మకర్తలు బొప్పని యాదగిరి, చెన్న చంద్రశేఖర్, గురుస్వాములు కట్టంగూరి వెంకన్న, కొండ జానయ్య, ముత్యాల భిక్షం, కొండ వెంకన్న, సిరికొండ భిక్షం, వెంకట్‌రెడ్డి, శారదామాత, సైదమ్మ పాల్గొన్నారు.

పూల్‌సింగ్ బావోజీ మందిర నిర్మాణానికి శ్రీకారం

బావోజీ చితాభస్మాన్ని తీసుకొస్తున్న గిరిజనులు

చందంపేట(నేరేడుగొమ్ము), నవంబర్ 16 : గిరిజన తెగ పూజారి కేతావత్ పూల్‌సింగ్ బావోజీ ఇటీవల మృతి చెందగా ఆంధ్రప్రదేశ్‌లోని మాచర్ల పరిధిలోని చింతల్‌తండాలో అంత్యక్రియలు నిర్వహించారు. ఆయన చితాభస్మాన్ని శనివారం నేరేడుగొమ్ము మండలంలోని పెద్దమునిగల్, చిన్న మునిగల్ సమీపంలోని గోపాలస్వామి దేవాలయం వద్దకు శనివారం తీసుకొచ్చారు. ఆ ప్రాంతంలో పూల్‌సింగ్ బావోజీ మందిర నిర్మాణానికి అంకురార్పణ చేశారు. గిరిజనులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పూజలు చేశారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం : సీపీఎం

నిడమనూరు, నవంబర్ 16 : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు నారి అయిలయ్య అన్నారు. మండల కేంద్రంలోని బాలాజీ గార్డెన్స్‌లో శనివారం జరిగిన సీపీఎం మండల మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. కొమాండ్ల గుర్వయ్య, నల్లబోతు సోమయ్య అధ్యక్షతన జరిగిన మహాసభలో నాయకులు చినపాక లక్ష్మీనారాయణ, కొండేటి శ్రీను, మండల కార్యదర్శి కందుకూరి కోటేశ్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు నరేశ్, నాయకులు పాల్గొన్నారు.

మండల కార్యవర్గం ఎన్నిక

సీపీఎం మండల కార్యదర్శిగా కందుకూరి కోటేశ్ రెండో సారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దాంతో పాటు 15 మంది కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.

బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సాయం